వైకుంఠ వాసా..



వనపర్తిలోని వేంకటేశ్వర ఆలయంలో భక్తురాలు

- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు
- హరినామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

వైకుంఠ వాసా.. నమోనమః.. ఏడుకొండల వాడా వెంకటరమణ.. నమోస్తుతే.. అంటూ భక్తిపారవశ్యంతో భక్తుల హరినామ స్మరణతో ఆలయాలు పులకించిపోయాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. వేలాది మంది రావడంతో ఇబ్బందులు కలుగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. బిజినేపల్లి మండలంలో పాలెం, వట్టెం వేంకటేశ్వరస్వామి, శ్రీరంగాపురం మండలం శ్రీరంగనాయకస్వామి, గద్వాల జిల్లా పాగుంట ఆలయాలతో పాటు పలు ఆలయాలలో భక్తుల రద్దీ కనిపించింది. శ్రీరంగాపురంలో ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు.

\- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



వనపర్తిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు



వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలో స్వామివార్లకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



శ్రీరంగాపురం ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు



పాగుంట ఆలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి దంపతుల పూజలు



పాలెంలో ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



శ్రీరంగాపురం ఆలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు



వనపర్తి జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



జోగులాంబ గద్వాల జిల్లా పాగుంట ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు



మాట్లాడుతున్న మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

ఆరంభం అదరహో..

- ఆట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీ
- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో జాతీయస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్‌ఐ బాల, బాలికల హ్యాండ్‌బాల్ టోర్నీ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులతో స్టేడియంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జ్యోతి వెలిగించి, పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సీఎం కప్ పోటీలతో ఎందరో గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు. హ్యాండ్

(మిగతా 6లో..)

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



జ్యోతి నాయక్ తండాలో మేరమ్మ ఆలయానికి ప్రొసీడింగ్ కాపీ ఇస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

పదర/అమ్రాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ఆయన శుక్రవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని వంకేశ్వరం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రామాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని వంకేశ్వరంలో రూ.35.80 లక్షల నిధులతో మిషన్ భగీరథ మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం సొంత నిధులతో మండల కేంద్రంలోని శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి రూ.15 లక్షల ప్రొసీడింగ్ ఇచ్చారు. అదే విధంగా మండలంలోని జ్యోతి నాయక్ తండాలో ని లంబాడీ గిరిజనుల కుల దైవమైన మేరమ్మ దేవత ఆలయ నిర్మాణానికి తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన ఎద్మ చంద్రమ్మకు రూ.36వేల సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. డీఈ హేమలత, బిశ్వా, జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి భూమి పూజ

అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం అమ్రాబాద్ నుంచి జంగంరెడ్డిపల్లి వరకు రూ.12.65 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభించారు. ఎంపీడీవో జగదీశ్వర్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.



నిందితులు, పట్టుకున్న నకిలీ అల్లంపేస్టుతో సీఐ, ఎస్ఐ

7

నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు స్వాధీనం

- 250 కిలోల సరకు సీజ్
- ఐదుగురు నిందితుల అరెస్టు : సీఐ టంగుటూరి శ్రీను



జీసీసీ డీఎంను సన్మానిస్తున్న కార్యాలయ విశ్రాంత ఉద్యోగులు

అటవీ ఉత్పత్తుల సేకరణపై దృష్టి సారించాలి

6

- గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి

నిండా నిర్లక్ష్యం

- పట్టింపులేని ఎత్తిపోతలు?

- ప్రశ్నార్థకంగా 15వేల ఎకరాల ఆయకట్టు
- చంద్రఘడ్ లిఫ్ట్‌కు గ్రహణం వీడేనా?
- రూ.7.50 కోట్లతో ఆధునికీకరణకు ప్రతిపాదనలు
- ప్యానల్ బోర్డు , పైపులైన్ పగిలినా పట్టించుకోని అధికారులు

6

చంద్రఘడ్... మక్తల్ నియోజకవర్గంలో అతిపెద్ద ఎత్తిపోతల. దీని నిర్వహణలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గుత్తేదారుల నాసిరకం పనులకు తోడు.. అధికారుల పర్యవేక్షణాలోపం కారణంగా తరచూ పైపులు పగిలి పంటలకు నీరందటం లేదు. చంద్రఘడ్‌తో పాటు బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకాలు కూడా రెండేళ్ల నుంచి పైపులైన్‌లు పగిలిపోతుండటంతో ప్యానల్ బోర్డులు, మోటార్లు పనిచేయక మూతపడ్డాయి. ఫలితంగా రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. వీటి కింద ఉన్న 15 వేల ఎకరాల ఆయకట్టు కేవలం వర్షాధారంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉన్నది. కాగా, ఈ లిఫ్టుల ఆధునికీకరణకు రూ.7 కోట్ల 50 లక్షల ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేసి సంబంధిత మంత్రికి అందించారు. త్వరగా నిధులు మంజూరు చేసి, మరమ్మతు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. - అమరచింత, (ఆంధ్రజ్యోతి)



లిఫ్ట్ మూతపడటంతో వెనుక భాగంలో నిలిచిన కృష్ణా జలాలు

గిరిజన రైతుల పాదయాత్ర

- భూ పట్టాల కోసం ఆందోళన
- ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు



కర్నెతండాలో గిరిజనుల పాదయాత్రను ప్రారంభిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు

ఖిల్లాఘణపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులు తరతరాల నుంచి సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, భూ పట్టాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్‌కు గిరి జన పాదయాత్ర చేపట్టారు. వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మం డలంలోని కర్నెతండా, మామిడిమాడ, వెనికి తండా, ముందరితం డా, ఆముదంబండ తండా, గార్లబండ తండా, షాపూర్, మేడిబాయి తండా, బక్క తండా, బిజినేపల్లి మండలంలోని చిన్న పీరుతండా, భీముని తండా, మిట్యా తండా గిరిజన రైతులు ఈ పాదయాతలో పా ల్గొన్నారు. శుక్రవారం కర్నె తండాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ... గత 200 సంవత్సరాల నుంచి భూమిని సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా గిరిజన బతుకులు మారకపోవడంతో వలస జీవనం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మామిడిమాడ రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 369 నుంచి 414 వరకు సుమారు 463 ఎకరాల భూములను 153 కుటుంబాల వారు సాగు చేస్తున్నారన్నారు. కాస్తు కాలంలో తరతరాలుగా రాజులు, జమీందారుల పేరు మీద ఉన్నాయని గుర్తు చేశారు. సీలింగ్ యాక్టు వచ్చినా ఇప్పటి వరకు భూములను రెవెన్యూ అధికారులు గిరిజన రైతుల పేరుపై మార్పిడి చేయలేదని ఆరోపిం చారు. 1991 సంవత్సరం నుంచి గిరిజన రైతులు భూ పట్టాల కోసం పోరాటాలు చేస్తున్నారని 2019లో వనపర్తి కలెక్టర్ శ్వేతా మహంతి భూమిని సాగు చేసిన గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నించారని 2020లో సంబంధిత దస్త్రాలు ఆర్డీవో పరిధికి చేరినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి భూ పట్టాలు అందిం చాలని, లేనిపక్షంలో రైతులు నిరాహార దీక్షలు చేసి సెక్రటేరియట్ ము ట్టడించే పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. భూ పట్టాల సాధన కమిటీ కన్వీనర్ సక్రు నాయక్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంజనేయులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, దొంతికుంట తండా మాజీ సర్పంచ్ పీనా నాయక్, భరత్ నాయక్, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు

కల్వకుర్తి జీజేసీ విద్యార్థిని ఎంపిక



బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రామిరెడ్డి, అధ్యాపకులు

కల్వకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ ఆరాధ్య నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైంది. శుక్రవారం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు కిశోర్‌రెడ్డిల సమక్షంలో ఆరాధ్యను పూల మాలలు, శాలువాతో సత్కరించారు. జనవరి 17, 18వ తేదీల్లో మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనుందని ప్రిన్సిపాల్ రాంరెడ్డి తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రేణయ్య, అధ్యాపకులు సదానందంగౌడ్, రమాకాంత్, మల్లేష్, రాజేష్, భీమేష్, లక్ష్మీకాంత్‌సాగర, జుబేర్, బాలరాజు, పరశురామ్, లక్ష్మయ్య, నర్సింహులు, షైమద్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

ఖోఖో కెప్టెన్‌గా రాఘవులు



తాడూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్‌కు సంబంధించిన గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చే క్రమంలో ఆటల పోటీలను చేపట్టింది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన పి.రాఘవులుగౌడ్ ఖోఖో పోటీలలో ప్రతిభ కనబర్చడంతో సీఎం కప్ పోటీలకు సంబంధించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో కెప్టెన్‌గా ఆయనను ఎంపిక చేసినట్లు జిల్లా స్పోర్ట్ అథారిటీ ఆఫీసర్ సీతారాం తెలిపారు. ఇందులో భాగంగానే జనవరి 8 నుంచి 11వ తేదీ వరకు సీఎం కప్ రాష్ట్ర స్థాయి తెలంగాణ 57వ ఖోఖో పోటీలు వరంగల్ జిల్లాలోని గీసుకొండలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని రాఘవులును మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, జనరల్ సెక్రటరీ విలియమ్స్, అసోసియేషన్ సభ్యులు నిరంజన్, రమేష్, మొగులాల్, కిష్టపురం రాజు తదితరులు ఆకాంక్షించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

కల్వకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా శుక్రవారం మేజిస్ట్రేట్ కావ్య విధించినట్లు ఎస్ఐ జి.మాధవరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన చింతల నవీన్ శుక్రవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో మేజిస్ట్రేట్ కావ్య నవీన్‌కు రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా విధించారని ఎస్ఐ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

ఊర్కొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం విచారణ చేపట్టినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ప్రేమయ్య ఊర్కొండపేట శివారులోని గుట్టపై రాతి కడీలు తీసే క్రమంలో కల్వకుర్తికి చెందిన అల్లాజీ మధ్య ఘర్షణ చోటు చేసుకున్నదని ప్రేమయ్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నిండా నిర్లక్ష్యం

● పట్టింపులేని ఎత్తిపోతలు?

- ప్రశ్నార్థకంగా 15వేల ఎకరాల ఆయకట్టు



చంద్రఘడ్‌లిఫ్టు ఆధునికీకరణపై రైతులతో చర్చిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు (ఫైల్)

అమరచింత, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అధికారుల పర్యవేక్షణ లోపం.. గుత్తేదారుల నాసిరకం పనులతో రైతుల పాలిట శాపంగా మారుతూ వస్తున్నది. మక్తల్ నియోజకవర్గంలోని అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన చంద్రఘడ్ లిఫ్టు నిర్వహణ అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తుంది. అమరచింత మండలం కృష్ణంపల్లి ఈర్లదిన్నె, ప్రియదర్శిని నందిమల్ల ఎక్స్‌రోడ్డు, గ్రామాల శివారులో జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కు అనుసంధానంగా చంద్రఘడ్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. గత రెండేళ్లుగా తరచూ మూడు లిఫ్టుల పైపులైన్‌లు పగులుతూ ప్యానల్ బోర్డులు, మోటార్లు పనిచేయక లిఫ్ట్ మూతపడింది. మూడు లిఫ్టులు నడవక 15వేల ఎకరాలు ప్రశ్నార్థకంగా మారి వర్షంపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.



చంద్రఘడ్ ఎత్తిపోతల పథకం

● 15వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా..

జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిల్వ నీటి ఆధారంగా 2005 సంవత్సరంలో అప్పటి ప్రజాప్రతినిధులు రూ.50 కోట్లతో చంద్రఘడ్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకంగా నామకరణం చేసి, ఒక్కొక్క లిఫ్టు కింద 5వేల ఎకరాలు మొత్తం 3 లిఫ్టులు కలిపి 15వేల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రారంభించారు. ఆది నుంచి చంద్రఘడ్ లిఫ్ట్‌కు కాంట్రాక్టర్ నాసిరకం పనుల కారణంగా రైతుల పాలిట శాపంగా మారుతూ వస్తున్నది. ఈ మూడు పథకాలు మూతపడటంతో ఆయా గ్రామాల ఆయకట్టు రైతులు వర్షాధార పంటలపైనే ఆధారపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు.

● రూ.7.50 కోట్లతో ప్రతిపాదనలు

నియోజకవర్గంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన చంద్రఘడ్ లిఫ్టును గుత్తేదారుడు నాణ్యత లోపం అస్తవ్యస్తంగా నిర్మించి లిఫ్ట్ నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పగించారు. ప్యానల్ బోర్డు తరచూ కాలుతున్న మోటార్లు పగులుతున్న పైపులతో నిర్వహణ చేయలేక అటు ప్రభుత్వం నుంచి నిధులు రాక ఆదిలోనే ఈ ఎత్తిపోతల పథకాలు మూతపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు విన్నపం మేరకు చంద్రఘడ్ లిఫ్టుకు పూర్వ వైభవం తీసు కురావడానికి నడుం బిగించారు. చంద్రఘడ్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి లిఫ్టుల ఆధునీకరణకు 7 కోట్ల 50 లక్షల ప్రతిపాదనలను సిద్ధం చేసి అధికారులు ఇరిగేషన్ శాఖ మంత్రికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అందజేశారు.

● ప్రతిపాదనలు పంపించాం



చంద్రఘడ్ ఎత్తిపోతల పథకం మరమ్మతులు పూర్వ వైభవం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతిపాదనలు పంపించాం. రూ.ఏడు కోట్ల పైచిలుకు నిధుల ప్రతిపాదనలు కాబట్టి ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. మరమ్మతుల అనంతరం రైతులు సమన్వయంతో మూడు లిఫ్టులను విజయవంతంగా నడుపుకుంటారు.

- ఆంజనేయులు, చిన్న నీటి పారుదల శాఖ సహాయ ఇంజనీరు

● రైతులందరి భాగస్వామ్యంతో ముందుకు



చంద్రఘడ్ లిఫ్ట్ మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే మరమ్మతు పనులు పూర్తి అయితే రైతులందరి భాగస్వామ్యంతో ఎత్తిపోతల నిర్వహణ విజయవంతంగా చేసుకుంటాం. నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే సహకారంతో మంత్రులకు నివేదించాం. త్వరలో ఆధునీకరణ పనులు ప్రారంభమవుతాయి.

- చుక్క ఆశిరెడ్డి, మాజీ సర్పంచ్, ఈర్లదిన్నె

అటవీ ఉత్పత్తుల సేకరణపై దృష్టి సారించాలి

- గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజరు ప్రతాప్ రెడ్డి

మన్ననూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : అటవీ ఉత్పత్తుల సీజన్ నల్లమలలో ప్రారంభమైందని, ఉత్పత్తుల సేకరణపై సంస్థ ఉద్యోగులు కృషి చేయాలని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని మన్ననూరు గిరిజన సహకార సంస్థ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పరిధిలో గల 4 జిల్లాల హాస్టళ్ల, వసతి గృహాలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల నిల్వలను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది జీసీసీ డీఆర్ డిపోల ద్వారా సేకరించిన 170 క్వింటాళ్ల కుంకుడు కాయలు కొండనాగుల జీసీసీ గోడౌన్‌లో ఉన్నాయని, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా టెండర్లు వేసి కుంకుడు కాయలను విక్రయించనున్నట్లు తెలిపారు. జీసీసీ ద్వారా మంజూరైన పెట్రోలు బంకుల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తయిందని, సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ అయిన వెంటనే పెట్రోలు బంకులను ప్రారంభించి స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా గిరిజన విశ్రాంత ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది డీఎంకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జీసీసీ మన్ననూరు బ్రాంచి మేనేజరు సంతోష్ కుమార్, విశ్రాంత ఉద్యోగులు సంభు వెంకట్ రమణ, పూరి సాయిబాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ: యువకుడు మృతి

వంగూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కారు, బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై సర్వారెడ్డిపల్లితండా గేట్ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది.

సర్వారెడ్డిపల్లితండాకు చెందిన సబావట్ సందీప్ (22) తండా నుంచి వంగూరు గేట్ వైపు బైక్‌పై వెళ్తుండగా కారు వెనకాల నుంచి వచ్చిన బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న సందీప్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు అందజేత



ఫోన్లు అందజేసిన బాధితులతో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, స్పెషల్ టీం సభ్యులు

నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఫోన్లు పోగొట్టుకున్న వారికి రికవరీ చేసి ఎస్పీ ఆఫీస్‌లో శుక్రవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అందజేశారు. జిల్లా ప్రజలు పోగొట్టుకున్న 104 ఫోన్లను స్పెషల్ టీం సభ్యులు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ స్పెషల్ టీమ్‌లో పాల్గొన్న ఐటీ కోర్ టీం విక్రమ్, కల్వకుర్తి కానిస్టుబుళ్ల చిరంజీవి, జాకీర్, నాగర్‌కర్నూల్ కానిస్టేబుల్ గుణశేఖర్‌లను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీఆర్‌బీ సీఐ ఉపేందర్‌రావు, ఎస్‌బీ సీఐ శ్రీనివాస్, ఐటీ కోరు సిబ్బంది విక్రమ్, పోలీస్‌స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

- కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మండలంలోని గన్యాగుల గ్రామానికి చెందిన వివాహిత బాషమోని మంజుల(30)అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం... కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన మంజులతో నాగర్‌కర్నూల్ మండలం గన్యాగుల గ్రామానికి చెందిన బాషమోని లక్ష్మయ్యతో 12ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి 11ఏళ్ల అక్షిత, పదేళ్ల చందు ఉన్నారు. గురువారం మంజుల కన్పించకుండా పోవడంతో చుట్టుపక్కల బంధువులల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మంజుల అన్న పుట్ట భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

జాతీయ నంది పురస్కారానికి

నల్లమల కళాకారుడి ఎంపిక

పదర, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన నల్లమల కళాకారుడు శ్రీకాంత్ జాతీయ నంది పురస్కారానికి ఎంపికైనట్లు నల్లమల కళాకారుల సంఘం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలుగు సాహితీ వేదిక, కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సంయుక్త ఆధ్వర్యంలో జానపద కళలలో భాగంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. 2025 స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నేడు అందజేస్తారని తెలిపారు.



నృత్యం చేస్తున్న క్రీడాకారులు



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న తెలంగాణ క్రీడాకారులు

ఆరంభం అదరహో..

(మొదటి పేజీ తరువాయి)

బాల్ క్రీడకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్ మాట్లాడుతూ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడా పోటీలకు మహబూబ్‌నగర్ వేదిక కావడం మనందరికీ గర్వకారణమన్నారు. మహబూబ్‌నగర్ అంటే ప్రేమ ఆప్యాయతలకు నిలయమన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తామన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ అండర్-17 సెక్రటరీ శారదాబాయి, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ ఫీల్డ్ ఆఫీసర్ దేవేందర్‌గోస్వామి, టోర్నీ ఆర్గనైజర్ జియావుద్దీన్, నిర్వాహక ప్రతినిధులు రజనికాంత్‌రెడ్డి, బాల్‌రాజ్, పీడీలు జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, రాఘవేందర్, నాగరాజు. ముక్రం, ఉమా, అరుణ జ్యోతి, స్వప్న పాల్గొన్నారు.

పలు రాష్ట్రాల కోచ్‌ల ఆందోళన

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి వచ్చిన పలు రాష్ట్రాల కోచ్‌లు స్టేడియంలో కొంత సేపు ఆందోళన చేశారు. క్రీడాకారులకు, కోచ్‌లకు రూమ్‌లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్లారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో పాఠశాలలకు చివరి రోజు కావటంతో రూమ్‌లు ఇవ్వలేదని నిర్వాహకులు చెప్పారు. శనివారం నుంచి సెలవులు ఉన్నందున్న రూమ్‌లు సాయంత్రం సద్దుబాటు చేస్తామని సద్దిచెప్పటంతో వివాదం సద్దుమణిగింది.

ఉత్సహంగా పోటీలు

హ్యాండ్‌బాల్ పోటీలు ఉత్సహంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మొదటి రోజు లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. బాలుర విభాగంలో బీహార్ జట్టు ఉత్తరఖాండ్‌పై 24-09 తేడాతో గెలుపొందింది. ఢిల్లీ జట్టు విద్యాభారతిపై 26-07, తమిళనాడు సీఐఎస్‌సీఈ పై 21-13 తేడాతో విజయం సాధించాయి. డీఏవీ, మధ్యప్రదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ 16-16తో టైగా ముగిసింది. బాలికల విభాగంలో ఉత్తరప్రదేశ్ జట్టు జార్ఖండ్‌పై 29-03, పంజాబ్ ఎన్‌వీఎస్‌పై 23-01, గుజరాత్ ఉత్తరఖాండ్‌పై 14-05, మధ్యప్రదేశ్ జట్టు విద్యాభారతిపై 22-06 తేడాతో గెలిచిచాయి.



వివిధ రాష్ట్రాల నుంచి తరలొచ్చిన క్రీడాకారులు

సంతోషంగా ఉంది



జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర జట్టు తరఫున ఆడడం సంతోషంగా ఉంది. నాకు ఇది జాతీయ స్థాయి మూడో టోర్నీ. నాన్న ప్రోత్సాహంతోనే ఈ ఆటను ఎంచుకున్నాను. భవిష్యత్తులో భారత్‌కు ఆడాలన్నదే నా లక్ష్యం.

- బి.పారిజాత, జిల్లా క్రీడాకారిణి

పోలీస్ కావాలన్నదే కల..



జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టులో చోటు దక్కడం నా అదృష్టం. రెండు సార్లు రాష్ట్ర స్థాయి టోర్నీలు ఆడాను. భవిష్యత్తులో భారత్ జట్టుకు ఆడాలని ఉంది. పోలీస్ ఉద్యోగం సాధించాలన్నదే నా కల. కోచ్‌లు ఆసీఫ్, ప్రదీప్ వద్ద హ్యాండ్‌బాల్‌లో శిక్షణ పొందాను.

- సాత్విక్, జిల్లా క్రీడాకారుడు

కిడ్నాప్ కేసు నిందితుల అరెస్టు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ టాటాబాబు

వడ్డేపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పట్టణానికి చెందిన కిరాణ వ్యాపారి రమేష్‌బాబు కిడ్నాప్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశామని సీఐ టాటాబాబు తెలిపారు. శుక్రవారం శాంతినగర్‌లోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం వ్యాపారి రమేష్‌కు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లిస్తామని హైదరాబాద్‌కు పిలిచి కిడ్నాప్ చేశారని, అతని నుంచి తన కుటుంబానికి వచ్చిన ఫోన్ కాల్ ఆధారంగా కిడ్నాప్‌కు గురైన ప్రదేశాన్ని గుర్తించామన్నారు. కేవలం గంటల వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులను సీఐ అభినందించారు. ప్రధానంగా కొత్త వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతీ వ్యాపారి తమ దుకాణాల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చట్టం ముందు ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. కిడ్నాప్ నిందితులు ఏ1గా శాంతినగర్‌కు చెందిన భూపాల్, ఏ2గా సత్యనారాయణ, హైదరాబాద్, ఏ3గా రఫీ, కలుకుంట్ల, ఏ4గా శాంతినగర్‌కు చెందిన సతీష్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ సంతోష్, కానిస్టేబుళ్లు ప్రేమ్‌కుమార్, నబిరసూల్, రఘనాథ్ గౌడ్, మౌలాలి, మస్తాన్, అలీబాబు ఉన్నారు.

రిటైర్డ్ ఏఆర్ ఏఎస్సైకి ఎట్టకేలకు బెనిఫిట్స్

● ఎనిమిది నెలలుగా రాని రిటైర్‌మెంట్ ప్రయోజనాలు

● ఆత్మహత్యే శరణ్యమంటూ వీడియో పెట్టిన ఒక రోజులోనే విడుదల

మహబూబ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : రిటైర్ అయి ఎనిమిది నెలలు అవుతున్నా ఇప్పటివరకు రిటైర్‌మెంట్ ప్రయోజనాలు రావడం లేదని ఇక తనకు ఆత్మహత్యే శరణ్యమని బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌కు చెందిన రిటైర్డ్ ఏఆర్ ఏఎస్సై ఎండీ సాదిక్ మాట్లాడిన వీడియో వైరల్ అయింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం అతనికి సంబంధించిన అన్ని రకాల ప్రయోజనాలను అదేరోజు సాయంత్రానికి విడుదల చేసింది. దాదాపు అతనికి రావలసిన రూ. 52 లక్షల బెనిఫిట్స్ విడుదల చేసింది. ఇందులో గ్రాడ్యుయిటీ రూ. 16 లక్షలు, కమిటెడ్ లీవ్స్ రూ. 18.80 లక్షలు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ రూ. 13.68 లక్షలు, జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్ రూ. 3.93 లక్షలు విడుదల చేసింది. కాగా 2024 మార్చి నుంచి ఉమ్మడి పాలమూరులో రిటైర్డ్ అయిన వారు వందల్లో ఉన్నారు. వీరెవరికీ ఇప్పటివరకు రిటైర్డ్‌మెంట్ ప్రయోజనాలు అందలేదు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సు 61కి పెంచడంతో మూడేళ్ళు రిటైర్డ్‌మెంట్‌లు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మార్చి 2024 నుంచి రిటైర్డ్‌మెంట్‌లు ప్రారంభమయ్యాయి. వీరందరూ ఉద్యోగ విరమణ ప్రయోజనాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇందులో చాలామంది ఇదే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. తమకూ వెంటనే ప్రభుత్వం అన్ని ప్రయోజనాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

345.93 లక్షల క్వింటాళ్ల

పత్తి కొనుగోలు

పాలమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కనీస మద్దతు ధర(యంఎస్‌పీ)పథకం ద్వారా పత్తిని సేకరిస్తోందని మార్కెటింగ్ చీఫ్ జనరల్ మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 345.93లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. పత్తి ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లోని రైతులందరికి, సీసీఐ చివరి వరకు వచ్చే ఫెయిర్ గ్రేడ్ పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వాట్సాప్ నెంబర్ 77189 55728కి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

మాగనూరు పెద్ద చెరువులో

మొసలి కలకలం

మాగనూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మాగనూరు పెద్ద చెరువులో శుక్రవారం మొసలి కనిపించడంతో ప్రజలు, రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చెరువు కింద రైతులు పంట పొలాలు సాగు చేసుకుంటున్నారు. పొలాలకు వెళ్లే సమయంలో ఈ మొసలి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రైతులు భయపడుతున్నారు. ఫారెస్టు శాఖ అధికారులు స్పందించి మొసలిని పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

కురుమూర్తిలో గిరిప్రదక్షిణ

విజయవంతం చేయాలి

ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

చిన్నచింతకుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం కురుమూర్తి ఆలయం వద్ద శనివారం నిర్వహించనున్న గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని దేవాదాయ శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా కార్యక్రమంలో పాల్గొనాలని, భక్తులకు తగిన ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ప్రతీ అమావాస్యకు భక్తులు అధిక సంఖ్యలో స్వామి దర్శనం కోసం వస్తారన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో పాలకవర్గం సభ్యులు భాస్కరాచారి, శేఖర్, నాగరాజు, రాము, కమాలాకర్, నాగరాజు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

నారాయణపేట జిల్లా ఎల్‌డీఎం విజయ్‌కుమార్

కోస్గి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్(ఎల్‌డీఎం) విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కోస్గి మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఆర్థిక ప్రణాళిక, బ్యాంకు ఖాతాల పరిచయాలు, డిపాజిట్ ఖాతాలు, లోన్ సౌకర్యంతో అదనపు ప్రయోజనాలు, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్, ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల ప్రయోజనాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నాగరాజు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మొగులప్ప, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ మహిమూద్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ బి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్ పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పోటీలో పాల్గొన్న మహిళలతో సినీనటి వైష్ణవీ చైతన్య

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ రాష్ట్ర స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్

ముత్యాల ముగ్గులు నేలమ్మను పలకరించాయి. చుక్కలతో వేసిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు.. చెరుకుగడలు.. పిండి వంటల అలంకరణలతో సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫైనల్స్ పోటీలు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా శుక్రవారం జరిగాయి. విజేతలకు ముఖ్య అతిథులు సినీనటి వైష్ణవీచైతన్య, సినీనటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు.



ముగ్గు వేస్తున్న సినీ నటి వైష్ణవీ చైతన్య




పోటీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు





బహుమతుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్, చిత్రంలో న్యాయ నిర్ణేతలు పి. రజని, డాక్టర్ పి. శ్రీలక్ష్మి, నటి వైష్ణవీ చైతన్య, సంతూర్ హైదరాబాద్ ఏరియా మేనేజర్ సంజీవ్ మోదీ, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

క్రైం కార్నర్

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వనపర్తి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, మండల పరిధిలోని సవాయిగూడెం శివారులోని అడవిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. వనపర్తి రూరల్ ఎస్ఐ జలేందర్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పశువులను మేపేందుకు శుక్రవారం అడవికి వెళ్లిన రైతులకు మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ జలేందర్ రెడ్డి అక్కడికి చేరుకొని పరిశీలించారు. మృతుడి వయసు 40 నుంచి 50 ఏళ్లు ఉండొచ్చని, శవం పూర్తిగా కుళ్లిపోయి ఉందని ఆయన తెలిపారు. 30, 40 రోజుల క్రితం ఉరి వేసుకొని ఉండొచ్చని చెప్పారు. వ్యక్తి నడుముకు ఎర్రటి మొలతాడు, ఈస కంపెనీకి చెందిన బ్రౌన్ కలర్ డ్రాయర్, జేబులో సున్న డబ్బా, పొగాకు ఉన్న ప్లాస్టిక్ కవర్ ఉంది. పక్కనే బ్లూ కలర్ స్వెట్టర్, తెల్ల పంచ, నల్ల అద్దాలు కనిపించాయి. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమా చారం అందించాలని కోరారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ, కేసు నమోదు

వెల్దండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని ఎంజీకాలనీ తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నెల ఐదవ తేదీన తండాకు చెందిన రాంచందర్‌నాయక్ కు మార్తె శారద, కోడలు సోని ఘర్షణ పడటంతో ఇరువురికి చెందిన వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. సంఘటనకు సంబంధించి రాంచందర్‌నాయక్ ఫిర్యాదుతో పద్మ, జ్యోతి, శిరీష, సోనీలపై పోలీసులు నమోదు చేశారు. అదే విధంగా సోని ఫిర్యాదుతో శంకర్, నరేశ్, రాంచందర్, శారదల మీద కేసు నమోదు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవాబ్‌పేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ విక్రం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేటలో శుక్రవారం ఉదయం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో రామచంద్రయ్య అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడిని కోర్టులో హాజరు పరుచగా రెండు రోజుల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి ఆర్. శశిధర్ తీర్పు వెల్లడించారు. నగదు చెల్లించకపోవడంతో మరో రోజు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

నిప్పంటుకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

హన్వాడ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : చలి మంట కాచుకుంటుండగా ప్రమాదశవాత్తు నిప్పంటుకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని గొండ్యాల గ్రామానికి చెందిన సంతోష్ (25) గురువారం రాత్రి చలి మంట వేసుకొని, కాపుకుంటుండగా దుస్తులకు నిప్పు అంటుకున్నది. పక్కనే ఉన్న యువకులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేశారు. అప్పటికే తీవ్రంగా కాలడంతో అతడిని 108 అంబులెన్సులో జిల్లా ఆసుపత్రికి తరలించారు. 70 శాతం శరీరం కాలినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.

పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

ఖిల్లాఘణపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపురం మండలం, మామిడిమాడ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఎస్ఐ సురేశ్ గౌడ్, కారోబార్ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ఈ నెల తొమ్మిదవ తేదీన రాత్రి అంబేడ్కర్ విగ్రహం వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో నిలిపారు. శుక్రవారం ఉదయం పరిశీలించగా, బ్యాటరీ చోరీ అయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు స్వాధీనం

250 కిలోల సరకు సీజ్ » ఐదుగురు నిందితుల అరెస్టు : సీఐ టంగుటూరి శ్రీను

గద్వాల క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టును తయారు చేసి విక్రయించే ముఠాను పోలీసులు అరెస్ట్ చేసినట్లు గద్వాల సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఒక బొలెరో వాహనంలో అల్లం వెల్లుల్లి పేస్టను విక్రయిస్తుండటాన్ని గమనించారు. వివరాలను ఆరా తీయగా, వనపర్తి జిల్లా, పానగల్ మండలానికి చెందిన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా రామానుజపురం గ్రామానికి చెందిన యాస సుధాకర్‌రెడ్డి కలిసి నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టును విక్రయిస్తున్నట్లు తెలిసింది. వారిని విచారించగా, రంగారెడ్డి జిల్లా కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా చిరునామాతో శ్రీవాసవి, రూపానీస్ డైమండ్ పేరుతో తయారు చేసిన అల్లం, వెల్లుల్లి పేస్టును హైదరాబాద్‌కు చెందిన శివ, ఎక్బాల్ అనే వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి, విక్రయిస్తున్నట్లు చెప్పారు. దీంతో పోలీసులు బొలెరో వాహనాన్ని స్టేషన్‌కు తీసుకొచ్చి తనిఖీ చేశారు. అందులో ఉన్న 150 కిలోల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టు డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. వెల్లుల్లి పొట్టు, యాసిడ్, కొన్ని రసాయనాలతో పేస్టును తయారు చేసినట్లు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేశారు. అలాగే గద్వాల పట్టణంలోని గంజిపేట కాలనీలో, స్టార్ ఫంక్షన్ హాల్ పక్కన సీతా ఇండస్ట్రియల్స్‌లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును తయారు చేసి అమ్ముతున్నారని సమాచారం అందడంతో పోలీసులు తనిఖీ చేశారు. దాదాపు 100 కిలోల అల్లం, వెల్లుల్లి పేస్టును సీజ్ చేసి, యజమాని ఖాజా హమీర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనలపై కేసు నమోదు చేశామని, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యాస సుధాకర్‌రెడ్డి, ఖాజా హమీర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన జపాలశివ, హైదరాబాద్‌కు చెందిన ఇక్బాల్‌లను అరెస్ట్ చేశామని చెప్పారు. విలేకరుల సమావేశంలో పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్, ఇస్మాయిల్, చందు ఉన్నారు.

స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

» కంపెనీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ

బాలానగర్, జనవరి 10 : ప్రరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజలు అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మండలంలోని మోతీ ఘణపూర్‌లో బిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విస్తరణ కోసం శుక్రవారం జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ సురేశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు, పర్యావరణ పరిరక్షణ సమితి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక వేత్తలు, రాజకీయ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని అభిప్రాయాలను వెల్లడించారు. కంపెనీ విస్తరణ తమకు సమ్మతమే కానీ, కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఉద్యోగాలలో గ్రామస్థులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ కార్యక్రమం మొత్తాన్ని వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. దీనిని కేంద్ర ఉన్నతాధికారులకు పంపిస్తామని, వారు పరిశీలించి అనుమతి ఇస్తారని తెలిపారు.

మహావీరుడు పండుగ సాయన్న

» మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పాన్‌గల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నిజాం పాలకులను ఎదిరించి, పేద ప్రజ లకు సంపదను పంచిన మహావీరుడు పండుగ సాయన్న అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కొనియాడారు. వనపర్తి జిల్లా, పాన్‌గల్ మండలం రాయినిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని శుక్రవారం నాయకులు నీలం మధు ముదిరాజ్, పడిగాల శ్రీనివాస్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లా డుతూ పండుగ సాయన్న భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని, జమీందారుల సంపదను దోచి పేదలకు పంచారని తెలిపారు. ఆయన కాలు పెట్టిన చోట పండుగ వాతావరణం నెలకొనేదని, పేదలకు కడుపు నిండా అన్నం పెట్టించే వారని చెప్పారు. కాంగ్రెస్ నాయకుడు నీలం మధు మాట్లాడుతూ ఆనాటి నిరంకుశ నిజాం రాజును ఎదిరించి, సొంత పాలనా వ్యవస్థను రూపొందించుకున్నాడన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, చెన్నరాములు, ఫుట్ట బాలరాజు, సంగనమోని ఆంజనేయులు, బాలస్వామి, వాకిటి ఆంజనేయులు, ఎల్లయ్య, ఈర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

తుమ్మిళ్ల లిఫ్టుకు నీరు అందించాలి

» ఆందోళన చేపట్టిన ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు



తుమ్మిళ్ల లిఫ్టు ముందు ఆందోళన చేస్తున్న ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు

రాజోలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : తుంగభద్ర నది నుంచి తుమ్మిళ్ల లిఫ్టుకు నీరు అందకపోవడంతో ఆర్డీఎస్ ఆయకట్టు రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్డీఎస్‌కు వదిలిన నీటిని కర్ణాటకకు చెందిన రైతులు మోటర్ల ద్వారా వాడుకుంటున్నారని ఆరోపించారు. దీంతో దిగువకు నీరు పారకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఆందోళనలో రైతులు పరమేశ్ నాయుడు, నాగరాజు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి ఉమ్మడి జిల్లా కబడ్డీ టోర్నమెంటు

కోడేరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో ఈనెల 14 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వి.రాజేష్, పి.దిలీప్, ఎస్.శివ, పి.మహేష్, ఎం.కార్తీక్ తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో శుక్రవారం విడుదల చేశారు. ఆసక్తి క్రీడాకారులు క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు ఇవ్వను న్నట్లు తెలిపారు.

న్యూస్ బాక్స్

గట్టుకాడిపల్లిని గ్రామ పంచాయతీ చేయాలి : బీఆర్‌ఎస్

ఉప్పునుంతల, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ఉప్పునుంతల గ్రామపంచాయతీకి అనుబంధమైన గట్టుకాడిపల్లి గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు కోరారు. శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్థులు మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్‌లో గట్టుకాడిపల్లి బదులు నర్సింగాపూర్ రావడంతో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్థుల సరిఫికెట్లలో నర్సింగాపూర్ రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, పరశురాములు, జెపాల్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తిరుపతయ్య, రమేష్, మల్లయ్య, కురుమయ్య, శ్రీనివాసులు, ఎల్లయ్య, పర్వతాలు, సుధాకర్ ఉన్నారు.

ఎన్‌జీవోల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మన్ననూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నూఢిల్లీ వారు గిరిజనుల అభివృద్ధి కోసం పని చేసే ఎన్‌జీఓలకు కొత్త ప్రాజెక్టులు నిధులను సమకూర్చేందు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి (డీటీడీఓ) ఫిరంగి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి కలిగిన ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జీఓ, వీఓ) ఎన్‌జీఓ.ట్రైబల్.జీఓవి.కామ్ వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 15లోగా దరఖాస్తులు చేసుకోవచ్చునని కోరారు.

పునరావాసం దరఖాస్తుల పరిశీలన

దోమలపెంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతం అమ్రాబాద్ అభయారణ్యం నుంచి స్వచ్ఛందగా పునరావాసం కోరుకుంటూ దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ న్యాయం చేస్తామని వటువర్లపల్లి గ్రామ ప్రత్యేక పాలనాధికారి, అమ్రాబాద్ ఎంపీవో మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వటువర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం వటువర్లపల్లి గ్రామంలో స్వచ్ఛంద పునరావాసం కోరుకుంటూ 663 మంది దరఖాస్తులు చేసుకున్నారని, గత నెలలో వివిధ కారణాలతో 110 మందిని అటవీశాఖ అధికారులు తొలగించారని తెలిపారు. మళ్లీ 15 రోజులు గడువు ఇవ్వగా 26 మంది దోమలపెంట అటవీశాఖ రేంజ్ అధికారికి దరఖాస్తు చేసుకున్నారని, గ్రామస్థుల సమక్షంలో 14 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ధర్మనాయక్, ఎఫ్‌బీవో శిల్పా, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పునరావాసం కమిటీ అధ్యక్షుడు అప్పీస్ సాయిబాబు, సభ్యులు తులసీనాయక్, బాలకిష్టయ్య, జానకిరాం, కరీం, ప్రవీణ్, శ్యాంసుందర్, జగన్‌మోహన్, లాలయ్య, సాదిక్, జగదీష్ కారోబార్ శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల గుప్పిట్లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. పర్వతాలు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డులో 32 ఎకరాల ప్రభుత్వ భూమి తప్పుడు ధ్రువపత్రాలతో అన్యాక్రాంతమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్, నాయకులు మధు, శంకర్ నాయక్, లక్ష్మణ్ శివవర్మ, తారాసింగ్, సయ్యద్, సురేష్, బాలునాయక్ పాల్గొన్నారు.

ఆవోపా కమిటీ ఎన్నిక

కొల్లాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోపా) జిల్లా అధ్యక్షుడు కోదండరాములు అధ్యక్షతన ఆవోపా నియోజకవర్గ స్థాయిసమావేశం నిర్వహించారు. ఆవోపా నియోజకవర్గ కార్యవర్గాన్ని కోదండరాములు ప్రకటించారు. ఆవోపా కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సోమిశెట్టి ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా అర్థం రవి, కోశాధికారిగా కొండ నరేందర్‌తోపాటు కార్యవర్గాన్ని ప్రకటించారు. సమావేశంలో జోనల్ చైర్మన్ పాండు, ఆవోపా మాజీ జిల్లా అధ్యక్షుడు వాస రాఘవేందర్, జిల్లా సెక్రటరీ దేవేందర్, కొల్లాపూర్ ఆర్యవైశ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠలో రాజకీయ జోక్యం తగదు : బీజేపీ

కొల్లాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, రైతులు ఆరాధ్య దైవంగా పూజించే ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో రాజకీయ జోక్యం తగదని బీజేపీ మండల అధ్యక్షులు తమట సాయికృష్ణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సందు రమేష్, మండల అధ్యక్షుడు సాయి కృష్ణగౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఈదమ్మ దేవాలయాన్ని పునర్నిర్మించిన వ్యక్తులే విగ్రహ ప్రతిష్ఠ చేయాలని, కానీ కొంతమంది విగ్రహ ప్రతిష్ఠలో రాజకీయ జోక్యం ఉండేలా వ్యవహరించడం తగదన్నారు. రైతు కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం చేసిన వ్యక్తులు విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు కొనసాగించాలన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి జరిగే కార్యక్రమాలను మునిసిపాలిటీ ఆధ్వర్యంలోనే ఈదమ్మ జాతర వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీరామ్ యాదవ్, భాస్కర్ గౌడ్, రమేష్ యాదవ్, ఇమ్రాన్, నరసింహ, మహేష్ పాల్గొన్నారు.



కల్వకుర్తిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కొల్లాపూర్ బండాయగుట్ట వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు దర్శనమిస్తున్న ఉత్సవ మూర్తులు

హరినామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు - ఆలయాల కిటకిట

బిజినేపల్లి/ అచ్చంపేట టౌన్/ కొల్లాపూర్/ మన్ననూరు/ తాడూరు/ చారకొండ/ లింగాల/ కల్వకుర్తి/ కందనూలు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పాలెం, వట్టెం, నందివడ్డెమాన్, బిజినేపల్లి గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అచ్చంపేటలో కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు వెంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రజలు దర్శించుకున్నారు. కొల్లాపూర్‌లోని బండాయగుట్ట వెంకటేశ్వర ఆలయం, మన్ననూరు వేణుగోపాలస్వామి ఆలయంలో, తాడూరు మండలం సిర్సవాడ, ఐతోలు గ్రామాల్లోని ఆలయాలలో, చారకొడ మండలం సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో, లింగాలలోని శ్రీకోదండరామాలయంలో, కల్వకుర్తిలోని శ్రీవేంకటేశ్వరస్వామి, కన్యకా పరమేశ్వరి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాలలో, జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో, పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



బిజినేపల్లి : వట్టెంలో భక్తులకు హారతి ఇస్తున్న పురోహితులు



నాగర్‌కర్నూల్‌లో స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



తాడూరు :సిర్సవాడ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వ్రతాన్ని ఆచరిస్తున్న భక్తులు

ఆశా వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా

- జిల్లాలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముందు ఆశాల ఆందోళన

కొల్లాపూర్/ నాగర్‌కర్నూల్‌టౌన్/ అచ్చంపేట/ కల్వకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఆశా వర్కర్లకు ప్రతీ నెల ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, వారి ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఆశా వర్కర్ల ఆందోళనలో భాగంగా శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రి క్యాంపు కార్యాలయాల ముందు ఆందోళన చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి పాదయాత్రగా వెళ్లి మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితోషికం కాకుండా ప్రతీ నెల ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బంది రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

జిల్లా కేంద్రంలో సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

అచ్చంపేటలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయక కార్యదర్శి చింతల నాగరాజు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణకు అందజేశారు.

కల్వకుర్తిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అక్కడ కల్వకుర్తి మాజీ సర్పంచ్ బ్యంగి ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాకు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు, బహుజన నాయకులు జంగయ్యలు మద్దతు ప్రకటించారు.

పిల్లల సంరక్షణకు స్నేహపూర్వక న్యాయ సేవలు

నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సమాజంలోని బాలబాలికల సంరక్షణ కోసం స్నేహ పూర్వకమైన న్యాయ సేవలు సేవలందించాలన్న లక్ష్యంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేసినట్లుజిల్లా న్యాయాధికారి రాజేష్‌బాబు తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఈ కమిటీలోని సభ్యులందరికీ వివిధ రకాల రిసోర్స్ పర్సన్స్ ద్వారా జేజేపీ ఆక్ట్, పోక్సో ఆక్ట్, సీడబ్ల్యూసీ కమిటీ బాధ్యతలు, డాల్సా బాధితులు బాధ్యతలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ బాధ్యతల గురించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఏఎస్పీ రామేశ్వర్ మాట్లాడారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి రాజేష్‌బాబు

కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల చరిత్ర

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవులుగౌడ్

తెలకపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)కి వంద సంవత్సరాల చరిత్ర ఉందని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.కేశవులుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గట్టురాయిపాకులలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ప్రజా సమస్యలే ఎజెండాగా 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఆనాటి నుంచి అనేక పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ధరణి వల్ల రైతులు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో తెచ్చిన భూభారతిలోనైనా రైతులకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, గ్రామ శాఖ కార్యదర్శి గొడుగు విష్ణు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల సభకు తరలి రావాలి : డప్పు స్వామి

తిమ్మాజిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే 1000 గొంతులు లక్ష డప్పుల కళాకారుల సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పు స్వామి కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం డబ్బు కళాకారుల ప్రదర్శన నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. డప్పు స్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని, ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి కమిషన్ పేరిట కాలయాపన చేయడం సరికాదన్నారు. డప్పు కళాకారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలన ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రదీప్, జగన్‌రాజ్, బాలరాజు, వెంకటేశ్, కృష్ణయ్య, వెంకటయ్య, గిద్ద రామస్వామి, రాజు, ప్రవీణ్, బాలస్వామి, సురేందర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సాయం

పెంట్లవెల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో ఎత్తైన కొండపై వెలిసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణం, వాటర్ లైన్‌కు కుడికిళ్ల గ్రామానికి చెందిన లైసెన్సుడు సర్వే శంకర్ వారి కుమారుడు దివంగత బి.మనీష్ జ్ఞాపకార్థం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గాయత్రి రెస్టారెంట్ నిర్వాహకులు గణమోని చంద్రయ్య రూ.20వేల ఆర్థిక సాయం ఆలయ కమిటీ అందజేశారు. ఆలయానికి ఆర్థిక సాయం అందజేసిన దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ నల్లవెల్లి చంద్రయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు కొమ్ము రాజుయాదవ్, ఆకునమోని రాజుయాదవ్, ఉడత రామస్వామి, మాధవరావు పాల్గొన్నారు.



రామాపురం వెంకటేశ్వర ఆలయంలో దాతలను సన్మానిస్తున్న సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేష్‌కు సన్మానం

చారకొండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు అంగోత్ నరేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. నూతనంగా ఏర్పడిన చారకొండ మండలాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయాలని వెంకటేష్‌ను కోరారు.

పూర్వపు ప్రధానోపాధ్యాయుడి ఉదాతర

కొల్లాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని సింగోటం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవలే పదవీ విరమణ పొందిన వాకిటి బాలకిష్టయ్య ఉదారత్వంతో విద్యార్థులకు సహాయం చేశారు. శుక్రవారం సింగోటంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కానుకగా స్కూల్ బ్యాగులను ఆయన అందజేశారు. 100 మంది విద్యార్థులకు తన స్వంత డబ్బులతో సుమారుగా 20వేల రూపాయల ఖర్చు చేసి పుస్తకాల బ్యాగులను అందజేశారు. గ్రామస్థులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్యంగి కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రావ్య, గీత, సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

లయన్ తెప్ప శ్రీనుకు డాక్టరేట్



చెన్నైలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న తెప్ప శ్రీను

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ రీజియన్ పర్సన్ తెప్ప శ్రీనుకు డాక్టరేట్ లభించింది. శుక్రవారం చెన్నైలోని రాజా అన్నమలై మందిరంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి 'పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్' ఆధ్వర్యంలో తెప్ప శ్రీను సేవా రంగంలో డాక్టరేట్ అందుకున్నాడు. లయన్స్ క్లబ్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక రంగాల్లో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తాను చేసిన కృషికి ఈ అవార్డుకు ఎంపిక చేశారని శ్రీను పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి లయన్ తెప్ప శ్రీనుకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



వికలాంగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వికలాంగుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళశాలలో నూతనంగా నిర్మించిన కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజా పాలన ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంద న్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మ న్ రాజేందర్, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు రామనాథం పాల్గొన్నారు.

నల్లమలను టూరిజం హబ్‌గా మారుస్తాం

మన్ననూర్ : నల్లమలను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అమ్రాబాద్, పదర మండలాల్లో శుక్రవారం పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మన్ననూ 'ర్‌లోని అటవీ అతిథిగృహం వద్ద ఆగిన ఆయన మాట్లాడారు. అమ్రాబాద్, పదర మండలాలకు సాగు నీరందించడం, యాత్రికులకు సౌకర్యం కోసం ఎలివేటెడ్ కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు తుల్యా, రాజేంద్రప్రసాద్, వెంకట్‌రమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సురేష్, అనిల్, నరేష్, రవికుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో అట్టహాసంగా సంక్రాంతి వేడుకలు



తాడూరు : మేడిపూర్ ప్రాథమిక పాఠశాలలో రంగవల్లులు వేసిన ఉపాధ్యాయులు, విద్యార్థినులు

తాడూరు/ కల్వకుర్తి/ తెలకపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నుంచి పాఠశాలలకు సెలవులు ఉన్న క్రమంలో జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చాలా పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగ వల్లులు వేసి మురిసిపోగా, విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ సంక్రాంతి వేడుకలను ముందుగానే జరుపుకున్నారు.

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినీలు చక్కటి ముగ్గులతో సందడి చేశారు. ముగ్గుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ రామిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేణయ్య, అధ్యాపకులు సదానందంగౌడ్, మల్లేష్, భీమేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి మండలం సిద్దార్థ మోడల్ స్కూల్, కేకే.రెడ్డి పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శివప్రసాద్, బాలు, సు వర్ణ, అనూష, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వెంటనే పూర్తి చేయాలి

- జడ్పీ సీఈవో గోపాల్‌నాయక్



కార్యదర్శులు, అధికారులతో సమీక్షిస్తున్న గోపాల్‌నాయక్

వెల్దండ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వెంటనే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ఉప కార్యనిర్వహణ అధికారి గోపాల్ నాయక్ సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామకార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు, ఓటరు లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, సూపరిండెంట్ రేవంత్‌రెడ్డి ఉన్నారు.

ఇంటర్ విద్య ఉన్నత చదువులకు పునాది

- జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ

బల్మూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ఇంటర్ విద్య ఉన్నత చదువులకు పునాదిగా నిలుస్తుందని, అందుకు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఇంటర్ ఫలితాలపై దృష్టి పెట్టాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. రికార్డులను పరిశీలించి అధ్యాపకులతో మాట్లాడారు. జిల్లా ఉత్తీర్ణత శాతాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైదులు, కళాశాల సీనియర్ అధ్యాపకులు శేఖర్, శోభారాణి, అనిత్, లైబ్రరీ యన్ సయ్యద్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, అధ్యాపకులు శ్రీను,మల్లేష్, కృష్ణ, భార్గవి, సత్యం పాల్గొన్నారు.



కొండనాగుల జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న నోడల్ అధికారి వెంకటరమణ

పనులను నాణ్యతగా చేపట్టాలి : మునిసిపల్ చైర్మన్

కల్వకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేయాలని కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కోరారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో అమృత్-2లో భాగంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ పనులను చైర్మన్ ఎడ్మ సత్యం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం, రవాణా సౌకర్యం కల్పించడానికి వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సంబంధించిన కాంట్రాక్టర్లు పనులు నాణ్యతగా చేయాలని కోరారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ మహ్మద్ షాహెద్, నాయకులురాఘవేందర్‌గౌడ్, తాహెర్‌అలీ, మల్లేష్ తదితరులు ఉన్నారు.

రక్తదానంతో మరొకరికి కొత్త జీవితం

-సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ



విద్యార్థులను పరీక్షిస్తున్న సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్‌అనురాధ

అచ్చంపేట టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : రక్తదానంతో మనం మరొకరికి కొత్త జీవితాన్ని ఇవ్వొచ్చు అని సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ టెస్ట్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు టెస్టులు చేశారు. అనంతరం పట్టణంలోని భక్తమార్కండేయ శివాలయ ఆవరణలో పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి శైలజ, ద్వితీయ బహుమతి రేవతి, మూడవ బహుమతి కవితలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తార సింగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.